క్లుప్తంగా

ఏపీఐఐసీ చైర్మన్ జంకెతో ఎమ్మెల్యే అన్నా భేటీ


జంకెతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అన్నా

మార్కాపురం: ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డిని బుధవారం మార్కాపురంలోని ఆయన నివాసంలో వైఎస్సార్ సీపీ మార్కాపురం నియోజకవర్గ ఇన్చార్జి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు మర్యాదపూర్వకంగా కలిశారు. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో పార్టీ పటిష్టత, ప్రభుత్వ పథకాల అమలు, ప్రచారంలో అనుసరించాల్సిన వ్యూహాలు తదితర అంశాలపై ఇరువురూ చర్చించారు. పట్టణంతో పాటు గ్రామాల్లోనూ త్వరలో పర్యటించాలని జంకె వెంకటరెడ్డిని ఎమ్మెల్యే అన్నా కోరారు. ఆయన వెంట వాల్మీకి కార్పొరేషన్ డైరెక్టర్ నల్లబోతుల కొండయ్య ఉన్నారు.

నేడు పిచ్చిరెడ్డి విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ

పొదిలి రూరల్: పొదిలి పట్టణంలోని పెద బస్టాండ్ సెంటర్‌లో గురువారం ఉదయం 8 గంటలకు దర్శి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సానికొమ్ము పిచ్చిరెడ్డి విగ్రహ ఏర్పాటుకు భూమిపూజ చేస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దుగ్గెంపూడి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, పిచ్చిరెడ్డి అభిమానులు పాల్గొనాలని కోరారు.

వలంటీర్లు సమాజ సేవకులు

- జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఇన్‌చార్జి డాక్టర్ శివప్రసాదరెడ్డి
- దర్శి నియోజకవర్గంలో ప్రతీ వలంటీర్‌కు రూ.5 లక్షల బీమా


వలంటీర్లను సన్మానిస్తున్న బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డి

ముండ్లమూరు: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి వలంటీర్లు అంటే ఎనలేని అభిమానమని, అందుకే వారిని సమాజ సేవకులుగా గుర్తిస్తూ ఏటా సన్మానాలు చేయిస్తున్నారని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైఎస్సార్ సీపీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాద రెడ్డి అన్నారు. స్థానిక ప్రభుత్వ కార్యాలయాల ఆవరణలో బుధవారం వలంటీర్లకు వందనం కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన సేవా వజ్ర, సేవారత్న, సేవామిత్ర లకు సన్మాన కార్యక్రమం ఎంపీడీఓ శంకరరావు అధ్యక్షతన నిర్వహించారు. డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ పాదయాత్రలో ప్రజలకు ఇచ్చిన మాట కోసం నవరత్నాలు అమలు చేయడంలో భాగంగా వలంటీర్ వ్యవస్థను రూపొందించి వారి ద్వారా ఎలాంటి వివక్ష లేకుండా అర్హులకు సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలు చేస్తున్నట్లు చెప్పారు. వలంటీర్లు పారదర్శకంగా ప్రభుత్వ పథకాలు అమలు చేస్తుంటే ఓర్వలేని ప్రతిపక్ష నాయకుడు చంద్రబాబునాయుడు వారిపై లేని పోని అభాండాలు వేయడం ఆయన విజ్ఞతకే వదిలేద్దామన్నారు. పవన్ కళ్యాణ్, చంద్రబాబునాయుడులు వలంటీర్లను అవహేళనలు, అవమానాలు చేసినా పట్టించుకోకుండా జగనన్న కోసం అహర్నిశలూ కష్టపడుతున్న మీ సేవలు మరువలేనివన్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ మాట్లాడుతూ వానొచ్చినా.. వరదొచ్చినా.. కరోనా వచ్చినా.. వాటన్నింటినీ లెక్క చేయక తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టిన జగనన్న సైనికులు వలంటీర్లు ప్రజలకు చేసిన సేవలు అభినందనీయమన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా సంక్షేమ పథకాలు అందించి దేశంలోనే ఆదర్శంగా నిలిచిన సీఎం మన జగనన్న అని కొనియాడారు. బూచేపల్లి వెంకాయమ్మ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో వలంటీర్లకు రూ.ఐదు లక్షల బీమా అవకాశం కల్పిస్తున్నట్లు శివప్రసాదరెడ్డి ప్రకటించారు. ప్రతి వంటీర్ తమ దరఖాస్తును ఆన్‌లైన్ చేయించుకోవాలని కోరారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన సేవావజ్ర అవార్డు గ్రహీతలు జమ్మలమడకకు చెందిన తుపాకుల సుకన్య, పులిపాడుకు చెందిన ఏటి మల్లెపుకొండ, సేవారత్న అవార్డు గ్రహీతలు బొందల ప్రకాశరావు, గువ్వల పార్వతి, గంగినేని శ్రీనివాసరావు, కీర్తిపాటి కోటేశ్వరరావు, గొళ్లపూడి ప్రసాద్‌లతో పాటు మరికొందరిని సేవారత్న అవార్డులతో మెమొంటో, ప్రశంసపత్రం, శాలువాలతో ఘనంగా సన్మానించారు. సేవావజ్రలకు రూ.45 వేలు. సేవారత్నలకు రూ.35 వేలు, సేవామిత్రలకు రూ.15 వేలు ఇవ్వనున్నట్లు తెలిపారు. అనంతరం బూచేపల్లి వెంకాయమ్మ, శివప్రసాదరెడ్డి, నందినిలను గజమాలతో ఘనంగా సన్మానించారు. మండల ఇన్‌చార్జి కె.వెంకటరత్నం, కాపా రమణారెడ్డి, ఎంపీపీ సుంకర సునీతాబ్రహ్మారెడ్డి, జెడ్పీటీసీ తాతపూడి రత్నరాజు, వైస్ ఎంపీపీలు బంకా రమణమ్మ నాగిరెడ్డి, వేముల పద్మాజానకిరామయ్య, సర్పంచ్‌ల సంఘ మండల మాజీ అధ్యక్షుడు చింతా శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు బిజ్జం సుబ్బారెడ్డి, మాజీ కన్వీనర్ సూదిదేవర అంజయ్య, ట్రేడ్ యూనియన్ జిల్లా నాయకులు తాళ్ల ఇంద్రసేనారెడ్డి, జిల్లా యూత్ సెక్రటరీ గర్నెపూడి ప్రసన్నకుమార్, సర్పంచ్‌లు గీతాంజలి, గురవయ్య, నంబూరి లీలమ్మ ఏసు, బాలసుందరరావు, ఎంపీటీసీ సభ్యుడు గుణపాటి వెంకటేశ్వరరెడ్డి, పెద అంజయ్య, తేలుకుంట్ల బ్రహ్మం, నాయకులు కాపా నరసింహారెడ్డి, మేకల వెంకటేశ్వరెడ్డి, కృష్ణారెడ్డి, చిరంజీవి, కుంటా అచ్చయ్య, కొండారెడ్డి, భిక్షాలురెడ్డి, ఈశ్వరాచారి, గోపనబోయిన శ్రీనివాసరావు, సుబ్బారెడ్డి, అంబటి వెంకటేశ్వరరెడ్డి, శాంతకుమార్, ఫిలిఫ్‌రాజు, జాష్టి మధుబాబు, దేవయ్య, తహసీల్దార్ మధుబాబు, ఈఓఆర్డీ శ్రీదేవి, కార్యదర్శి రాజశేఖరరెడ్డి పాల్గొన్నారు.

వలంటీర్లకు వందనం జయప్రదం చేయండి

కురిచేడు: వలంటీర్లకు వందనం కార్యక్రమం గురువారం స్థానిక శ్రీ వాణి కళ్యాణ మండపంలో నిర్వహించనున్నట్లు జేసీఎస్ కన్వీనర్ మేరువ సుబ్బారెడ్డి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ వైవీ సుబ్బయ్య తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, దర్శి ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి హాజరవుతారని పేర్కొన్నారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నూతనంగా ప్రభుత్వం సరఫరా చేసిన మిషనరీని బూచేపల్లి వెంకాయమ్మ, బూచేపల్లి శివప్రసాదరెడ్డిలు గురువారం ప్రారంభిస్తారని వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ తెలిపారు.

రామాలయంలో తాటిపర్తి ప్రత్యేక పూజలు


స్వామికి పూజలు చేస్తున్న తాటిపర్తి చంద్రశేఖర్

పెద్దారవీడు: మండలంలోని తంగిరాలపల్లి కోదండ రామాలయంలో ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ, గోపుర కలశ మహోత్సవం బుధవారం అంగరంగ వైభవంగా జరిగింది. భక్తులు స్వామి వారిని దర్శించుకుని కాయకర్పూం సమర్పించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. మధ్యాహ్నం అన్నదానం చేశారు. నియోజకవర్గ వైఎస్సార్ సీపీ సమన్వయకర్త తాటిపర్తి చంద్రశేఖర్ ఆలయంలో స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. సర్పంచ్ తోకల మల్లేశ్వరి ఆధ్వర్యంలో తాటిపర్తి చంద్రశేఖర్ మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఏపీ రాష్ట్ర ఇరిగేషన్ డైరెక్టర్, మాజీ జెడ్పీటీసీ దుగ్గెంపుడి వెంకటరెడ్డి, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ పాలిరెడ్డి కృష్ణారెడ్డి, జెడ్పీటీసీ ఏర్వ చలమారెడ్డి, మండల పార్టీ ఉపాధ్యక్షుడు తోకల ఆవులయ్య యాదవ్, సర్పంచులు గుడ్డెపోగు రమేష్, అంగిరేకుల ఆదినారాయణ, పాలగిరి రామాంజనేయరెడ్డి, బెజవాడ ఆదాం, నాయకులు తోకల రాజయ్య, వెన్నా శివకృష్ణారెడ్డి, ఉప్పలపాటి కాశయ్య, ఒద్దుల లక్ష్మీరెడ్డి, పిన్నెబోయిన వెంకటేశ్వర్లు, ఇండ్లా భాస్కరరెడ్డి, లింగాల ప్రభాకర్, భూమిరెడ్డి సుబ్బారెడ్డి, సయ్యద్ నూర్, వల్లెల ఈశ్వరరెడ్డి పాల్గొన్నారు.

మా మద్దతు మీకే 'అన్నా'

- ఎమ్మెల్యే అన్నాను సన్మానించిన ముస్లిం నాయకులు


ఎమ్మెల్యే అన్నాను సన్మానిస్తున్న సలీం, ఇస్మాయిల్

మార్కాపురం: రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ మార్కాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు విజయానికి కృషి చేస్తామని వైఎస్సార్ సీపీ కౌన్సిలర్ షేక్ సలీమ్ పేర్కొన్నారు. బుధవారం 20, 21వ బ్లాక్ కౌన్సిలర్లు షేక్ సలీమ్, షేక్ భాను ఆధ్వర్యంలో ఎమ్మెల్యే అన్నాను పలువురు ముస్లిం నాయకులు కలిసి మద్దతు తెలిపారు. ఎమ్మెల్యే అన్నా మాట్లాడుతూ.. మార్కాపురం ప్రజల అభిమానాన్ని తాను మర్చిపోనని, తన విజయానికి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో షాదీఖానా కమిటీ ప్రెసిడెంట్ ఇస్మాయిల్, విశ్రాంత తహసీల్దార్ హుస్సేన్‌పీరా, రసూల్ మేస్త్రీ, నాలి కొండయ్య యాదవ్, బాలాజీ సింగ్, వార్డు అధ్యక్షులు షేక్ కరీముల్లా, రాము తదితరులు పాల్గొన్నారు.

మీ అన్నగా ఆశీర్వదించండి

- ఎమ్మెల్యే అన్నా రాంబాబు
- వైఎస్సార్ సీపీ శ్రేణులతో ఆత్మీయ సమావేశం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే అన్నా రాంబాబు

మార్కాపురం రూరల్: 'నేను మీ సేవకుడిని.. మీ అన్నగా నన్ను ఆశీర్వదించండి.. వచ్చే ఎన్నికల్లో మార్కాపురం అసెంబ్లీ నుంచి వైఎస్సార్ సీపీ అభ్యర్థి ముఖ్యమంత్రి జగనన్న ఆదేశాలతో పోటీచేస్తున్నా. వైఎస్సార్ సీపీ విజయానికి అందరూ సైనికుల్లా పనిచేయండి' అని ఎమ్మెల్యే అన్నా రాంబాబు కోరారు. బుధవారం రాత్రి తన నివాసంలో మార్కాపురం పట్టణంలోని 13 నుంచి 19వ వార్డు కౌన్సిలర్లు, పార్టీ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంక్షేమ పథకాల అమలులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌హన్‌రెడ్డి దేశంలో నంబర్ వన్‌గా నిలిచారని, పార్టీలతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించి వారి ఆర్థికాభివృద్ధికి సహాయం చేశారన్నారు. తనను గెలిపిస్తే మార్కాపురం నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని 24 గంటలూ అందుబాటులో ఉంటానని చెప్పారు. రానున్న రెండు నెలలూ కష్టపడి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో పార్టీ పట్టణాధ్యక్షుడు, మున్సిపల్ వైస్ చైర్మన్-1 షేక్ ఇస్మాయిల్, వైస్ చైర్మన్-2 అంజమ్మ శ్రీనివాసులు, యార్డు మాజీ చైర్మన్ జి.శ్రీనివాసరెడ్డి, కుమ్మరి శ్రీనివాసులు, మైనార్టీ విభాగం అధ్యక్షులు ఉస్మాన్, బుర్రి కాటమయ్య, సుస్మిత, దారివేముల విజయ్, దారివేముల హర్షిత, కరీముల్లా, రంగలక్ష్మి, షెక్షావలి, పట్టణ కార్యదర్శి పత్తి రవిచంద్ర తదితరులు పాల్గొన్నారు.

నిస్వార్థ సేవకులు వలంటీర్లు

- వైఎస్సార్ సీపీ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్


సేవవజ్రా అవార్డు అందజేస్తున్న తాటిపర్తి చంద్రశేఖర్

యర్రగొండపాలెం: వలంటీర్లు నిస్వార్థ సేవకులని, నిరంతరం పేద ప్రజలకు అందుబాటులో ఉండి ప్రభుత్వ పథకాలను వారి చెంతకు చేరవేస్తున్న జగనన్న సైనికులని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. బుధవారం స్థానిక వైష్ణవి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన వలంటీర్లకు వందనం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వ పాలనను ప్రజల చెంతకు చేరవేయాలన్న ప్రధాన ఉద్దేశంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గ్రామ, వార్డు సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, హెల్త్ క్లీనిక్‌లు ఏర్పాటు చేసి వలంటీర్ల వ్యవస్థను తీసుకొచ్చారని పేర్కొన్నారు. గౌరవ వేతనం తీసుకుంటూ ప్రజల సమస్యలు పరిష్కారమయ్యే విధంగా వలంటీర్ల వ్యవస్థ చర్యలు తీసుకుంటుందని చెప్పారు. గత టీడీపీ ప్రభుత్వ పాలనలో జన్మభూమి కమిటీలను ఏర్పాటు చేసి దోచుకో, దాచుకో అన్న పథకాన్ని ప్రవేశ పెట్టిందని ఆయన వ్యంగ్యంగా అన్నారు. 2019లో జరిగిన ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అభ్యర్థికి నియోజకవర్గంలో లక్ష ఓట్లు పోలయితే.. నవరత్నాల పథకాలు మాత్రం 1.85 లక్షల మంది పేదలు వలంటీర్ల ద్వారా లబ్ధి పొందుతున్నారని, ఈ విధంగా చెప్పుకోవటానికి టీడీపీ వాళ్లకు ఏముందని, వారు ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. నియోజకవర్గంలోని 5 మండలాల్లోని వలంటీర్లకు సేవవజ్రా, సేవరత్న, సేవ మిత్ర అవార్డులు అందజేపసి వారిని ఘనంగా శాలువాలతో సన్మానించారు. డీఎల్‌డీవో బీవీఎస్ సాయికుమార్, ఎంపీడీవోలు వైవీ నాగేశ్వర ప్రసాద్, విలియమ్స్, నాజర్‌రెడ్డి, రాజ్‌కుమార్, ఈవోపీఆర్డీ ఈదుల రాజశేఖరరెడ్డి, ఏపీ ఇరిగేషన్ కార్పొరేషన్ డైరెక్టర్ దుగ్గెంపూడి వెంకటరెడ్డి, ముస్లిం మైనార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి షేక్ మజీద్, ఎంపీపీలు దొంతా కిరణ్‌గౌడ్, వెంకటయ్య, జెడ్పీటీసీలు చేదూరి విజయభాస్కర్, వాగ్యానాయక్, యేర్వ చలమారెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఉడుముల శ్రీనివాసరెడ్డి, మాజీ జెడ్పీటీసీ అమిరెడ్డి రామిరెడ్డి, మాజీ ఎంపీపీలు ఆళ్ల ఆంజనేయరెడ్డి, మార్తాల సుబ్బారెడ్డి, బీసీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుమ్మా యల్లేష్, పార్టీ మండల కన్వీనర్లు కె.ఓబులరెడ్డి, బీవీ సుబ్బారెడ్డి, పి.కృష్ణారెడ్డి, పోలిరెడ్డి, బూత్ కన్వీనర్ల నియోజకవర్గ అధ్యక్షుడు ఒంగోలు సుబ్బారెడ్డి, సచివాలయాల మండల కన్వీనర్ సయ్యద్ జబీవుల్లా, ఎల్లారెడ్డి, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పి.రాములు నాయక్, సర్పంచ్‌లు అరుణాబాయి, వెంకటలక్ష్మమ్మ, చిత్తూరి హారిక, పల్లె సుశీల, నాయకులు ఎస్.వెంకటరెడ్డి, ఏకుల మసలారెడ్డి, వై.వెంకటేశ్వరరెడ్డి, బి.బాలచెన్నయ్య పాల్గొన్నారు.

అభివృద్ధిని చూసి అడుగు పెడుతున్నాం..

- అవినీతి మచ్చలేనిది బూచేపల్లి కుటుంబం


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న బూచేపల్లి

దర్శి: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పార్టీలకతీతంగా అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు చూశాం.. అవినీతి మచ్చలేని బూచేపల్లి కుటుంబాన్ని 20 ఏళ్లుగా చూస్తున్నాం.. నడిస్తే ఇటువంటి నాయకుడితోనే నడవాలని నిర్ణయించుకున్నాం.. ఇటువంటి నాయకులు ఉంటేనే పేదలందరికీ అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అందుతాయని నమ్మకంతో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నామని దొనకొండ మండలం కొచ్చర్లకోటకు చెందిన షేక్ సుభాని, షేక్ మౌలాలీ, సుబేదార్ తదితర నాయకులు స్పష్టం చేశారు. స్థానిక బూచేపల్లి నివాసంలో దొనకొండ మండలం కొచ్చర్ల కోటకు చెందిన 20 కుటుంబాలకు చెందిన ముస్లిం, బీసీ కులాలకు చెందిన 75 మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు బుధవారం దొనకొండ మండల ఇన్‌చార్జి కాపా రమణారెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారందరికీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ జగనన్న చేస్తున్న అభివృద్ధి సంక్షేమం చూసి.. తమపై నమ్మకంతో పార్టీలో చేరిన అందరినీ కంటికి రెప్పలా కాపాడుకుంటానని చెప్పారు. ముస్లింలకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి నాలుగు శాతం రిజర్వేషన్ ప్రకటించారని, ఆయన కుమారుడు సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మసీదుల్లో ప్రార్థన గురువులైన మౌలా, ఇమామ్‌లకు రూ.5 వేల గౌరవ వేతనం ఇస్తున్నారని చెప్పారు. ఒక్క వైఎస్సార్ సీపీ మాత్రమే ముస్లింల అండగా ఉందని స్పష్టం చేశారు. ఇప్పుడే ఇంత మంచి పథకాలు అందిస్తుంటే మళ్లీ జగనన్నను 2024లో సీఎం చేసుకుంటే ఆ తర్వాత ఊహించలేని అభివృద్ధి, సంక్షేమం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీలో చేరిన వారిలో గాలీషా, మహబూబ్ బాషా, ఖాశింవలి, బాషా, మహబూబ్ వలి, నాయబ్ రసూల్, చిన సుభాని, సయ్యద్ జాఫర్, మౌలాలీ, కరిముల్లా, సోను, నాగుల్‌మీరా, వంగపాటి వీరయ్య, మరికొందరు పార్టీలో చేరిన వారిలో ఉన్నారు. దొనకొండ మండల మాజీ కన్వీనర్ కాకర్ల కృష్ణారెడ్డి, పోలిరెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్ సీపీలోకి చేరిక


వైఎస్సార్ సీపీలో చేరిన టీడీపీ నాయకులు

గిద్దలూరు రూరల్: మండలంలోని త్రిపురాపురం గ్రామానికి చెందిన టీడీపీ నాయకులు పాట్టి తిరుమలయ్య కొందరు నాయకులతో కలిసి బుధవారం గిద్దలూరు సమన్వయకర్త మార్కాపురం ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి సోదరుడు కృష్ణమోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. గతంలో వైఎస్సార్ సీపీలో ఉంటూ ఇటీవల స్థానిక టీడీపీ నాయకుల ప్రోద్బలంతో టీడీపీలో చేరామని, ఎమ్మెల్యే నాగార్జునరెడ్డి పని తీరు విధి విధానాలు నచ్చి తిరిగి వైఎస్సార్ సీపీలో చేరినట్లు వారు తెలిపారు.

వైవీ సుబ్బారెడ్డిని కలిసిన జెడ్పీటీసీ


వైవీకి అభినందనలు తెలుపుతున్న నేతలు

తాళ్లూరు (ముండ్లమూరు): రాజ్యసభ సభ్యుడు వైవీ సుబ్బారెడ్డిని జెడ్పీటీసీ మారం వెంకటరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు బుధవారం విజయవాడలో మర్యాదపూర్వకంగా కలిశారు. వైవీ సుబ్బారెడ్డి రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన సందర్భంగా ఆయన్ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. వైవీని కలిసిన వారిలో బెల్లంకొండవారిపాలెం సర్పంచ్ పోశం సుమలత శ్రీకాంత్‌రెడ్డి, దర్శి మండల నాయకులు గంగిరెడ్డిపాలెం యలమంద ఉన్నారు.

జగనన్న ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ వేగవంతం

దొనకొండ: మండలంలోని సచివాలయాల పరిధిలో జగనన్న ఇళ్ల పట్టాల రిజిస్ట్రేషన్ అధికారులు వేగవంతంగా చేపట్టారు. మండలంలో 704 జగనన్న ఇళ్ల పట్టాలకు బుధవారం నాటికి 528 మంది లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ చేశామని డిప్యూటీ తహసీల్దార్ టి.శ్రీనివాసరావు తెలిపారు. మిగిలిన వారికి త్వరలో రిజిస్ట్రేషన్ పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

బూత్ కన్వీనర్లు బాధ్యతగా పని చేయాలి

- వైఎస్సార్ సీపీ దర్శి ఇన్‌చార్జి బూచేపల్లి


బూత్ కన్వీనర్ల సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి

ముండ్లమూరు: రానున్న ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా బూత్ కన్వీనర్లు, వలంటీర్లు పని చేయాలని వైఎస్సార్ సీపీ దర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం మండలంలోని బూత్ కన్వీనర్లతో ఆయన సమావేశమయ్యారు. శివప్రసాదరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వంతో ఐదేళ్లలో ప్రజలకు చేకూరిన లబ్ధిని వివరించాల్సిన బాధ్యత అందరం తీసుకోవాలన్నారు. జగనన్న పదే పదే చెప్తున్నట్లు మీ కుటుంబాలకు సాయం అందితేనే, మంచి జరిగితేనే తనకు ఓటేయండని చెప్తున్నట్లు మనం చెప్పాలన్నారు. ప్రతి గ్రామంలో బూత్‌ల వారీగా నూతన ఓటర్ల జాబితా దగ్గర పెట్టుకొని కులాల వారీగా, పార్టీల వారీగా గుర్తించాలన్నారు. తటస్తంగా ఉండే ఓటర్లను గుర్తించి వారికి చేకూరిన లబ్ధిని, మేలును తెలియజేయాలన్నారు. దర్శి నియోజకవర్గ బూత్ కమిటీల ఇన్‌చార్జ్, మాజీ ఏఎంసీ చైర్మన్ కేవీ రెడ్డి మాట్లాడుతూ పార్టీ పెద్దల సలహాలు, సూచనలు తీసుకొని ముందుకు సాగాలన్నారు. ప్రధానంగా బయట ప్రాంతాల్లో ఉండే ఓటర్లను గుర్తించి వారిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. జగనన్న పాలనలో ప్రతి ఇంటికి యాభై వేల నుంచి రెండు లక్షల వరకు సగటున లబ్ధి చేకూరినందున ధైర్యంగా ఓటర్లను కలిసి వివరించాలన్నారు. పోలింగ్ రోజు వరకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తే విజయం మనదేనన్నారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి సుంకర బ్రహ్మారెడ్డి, జెడ్పీటీసీ తాతపూడి రత్నరాజు, పార్టీ మండల అధ్యక్షుడు బిజ్జం సుబ్బారెడ్డి, మాజీ కన్వీనర్ సూదిదేవర అంజయ్య, బూత్ కన్వీనర్లు పాల్గొన్నారు.

విద్యార్థులను భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలి

- ఏపీఐఐసీ చైర్మన్ జంకె వెంకటరెడ్డి


మాట్లాడుతున్న జంకె వెంకటరెడ్డి

పొదిలి రూరల్: విద్యార్థుల చదువుపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని భావిభారత పౌరులుగా తీర్చిదిద్దాలని ఏపీఐఐసీ చైర్మన్, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి సూచించారు. బుధవారం పొదిలి ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల వార్షికోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా జంకె వెంకటరెడ్డికి విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికి, సత్కరించారు. పాఠశాల ఆవరణలోని సరస్వతీదేవి విగ్రహం వద్ద పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా జంకె మాట్లాడుతూ.. ఎవరు ఏ స్థాయిలో ఉన్నా తల్లిదండ్రులు, గురువులను మరువకూడదన్నారు. విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని, ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను వినియోగించుకుని చదువులో రాణించాలని సూచించారు. అనంతరం విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో గిద్దలూరు ఎమ్మెల్యే అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణ చైతన్య, నగర పంచాయతీ కమిషనర్ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంఈఓలు ఎం.శ్రీనివాసులురెడ్డి, నాగలక్ష్మి, పాఠశాల నిర్వాహకులు బీవీరెడ్డి, మర్రిపూడి ఎంపీపీ వాకా వెంకటరెడ్డి, వైఎస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి సానికొమ్ము శ్రీనివాసరెడ్డి, వైఎస్సార్ సీపీ పొదిలి పట్టణ అధ్యక్షురాలు ఎస్కే నూర్జహాన్‌బేగం, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.శ్రీనివాసులు, కార్యదర్శి గొలమారి చెన్నారెడ్డి, పంచాయతీరాజ్ విభాగం కార్యదర్శి కల్లం సుబ్బారెడ్డి, జిల్లా సేవాదళ్ అధ్యక్షుడు గుజ్జుల సంజీవరెడ్డి, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు సాయిరాజేశ్వరరావు, మాజీ ఎంపీపీ కె నరసింహారావు, జూపల్లి ఏడుకొండలు, కంకణాల రమేష్, గూడూరి వినోద్, పులిగొర్ల శ్రీనివాసరావు, మస్తాన్, సింగారెడ్డి వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులకు అండగా ఉంటాం..

- డాక్టర్ బూచేపల్లి శివప్రసాదరెడ్డి


బూచేపల్లి కుటుంబ సభ్యులను సత్కరిస్తున్న ఆర్యవైశ్యులు

దర్శి: ఆర్యవైశ్యులందరికీ అండగా ఉంటామని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, నియోజకవర్గ ఇన్‌చార్జ్ డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి కోరారు. పట్టణంలోని ఆర్యవైశ్యుల నివాసాలకు వెళ్లి వారి కుటుంబ సభ్యులను కలిసి మాట్లాడారు. బూచేపల్లి కుటుంబం వెళ్లి వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకుంది. బూచేపల్లి కుటుంబ సభ్యులను పూల మాలలతో ఘనంగా సత్కరించారు. వెంకాయమ్మ, శివప్రసాద్‌రెడ్డిలు వారితో ఆప్యాయంగా మాట్లాడి 2024 ఎన్నికల్లో శివప్రసాద్‌రెడ్డి గెలుపునకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు. అందుకు వారంతా తమ తమ అంగీకారం తెలిపారు. శివప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఆర్యవైశ్యులంతా ఎటువంటి అవసరం ఉన్న మీ కుటుంబ సభ్యుడిగా భావించి నేరుగా తనను కలసి పనులు చేయించుకోవాలని సూచించారు. తమ వ్యాపారాలకు ఎటువంటి ఇబ్బందులు ఉన్నా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. బూచేపల్లి కుటుంబ సభ్యులు కలిసిన వారిలో దేవత భాస్కర్, మహానంది, రామారావు, ప్రసాద్, మునగా నరసింహారావు, నాగేశ్వరరావు, శేషారావు, కోట హనుమంతు, పానుగంటి మోహన్‌రావు, కోటేశ్వరరావు, మునగా శ్రీను, సాయి, దేసు సుధాకర్, కొల్లా ఆంజనేయులు, పరుచూరి సుబ్బారావు, సూరే సుబ్బారావు, పెద్ద సుబ్బారావు, సూరే బుజ్జి, పూర్ణ, అచ్యుత రమేష్, కొల్ల గురువార్జునరావు, చీదెళ్ల బసవయ్య, అచ్యుత కొండలు ఉన్నారు.

జగనన్నతోనే రాష్ట్రం అభివృద్ధి

- వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్


సభలో మాట్లాడుతున్న నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి

యర్రగొండపాలెం: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మండలంలోని గంగపాలెంలో మన ఊరికి మన చంద్రశేఖరన్న కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. అన్ని వర్గాలకు చెందిన పేదలను ఆదుకునేందుకు నవరత్నాల పథకాలు అమలు పరిచారని, ఆ పథకాలు సక్రమంగా అమలు కావాలంటే తిరిగి జగనన్నను సీఎంగా చేసుకోవాల్సిన బాధ్యత తమ అందరిపై ఉందన్నారు. గ్రామంలో నెలకొని ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. జరగబోయే ఎన్నికల్లో తమ ఓటు ఫ్యాన్ గుర్తుపై వేయాలని కోరారు. ముందుగా సర్వాయపాలెంలోని చర్చిలో ఆయన ప్రార్థన చేశారు. వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు ఒంగోలు మూర్తిరెడ్డి, ఎంపీపీ దొంతా కిరణ్‌గౌడ్, జెడ్పీటీసీ చేదూరి విజయభాస్కర్, పార్టీ మండల అధ్యక్షుడు కె.ఓబులరెడ్డి, సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ ఎం.బాలగురవయ్య, ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు పి.రాములు నాయక్, ఏఎంసీ డైరెక్టర్లు కందుల సత్యనారాయణ, కె.జయరావు పాల్గొన్నారు.